మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 14 సంచిక :03 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 07-06-2025 పేజీలు :8 వెల : 3 రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


# అది దెయ్యాల రాష్ట్రసమితి



ఇంటర్నెట్ డెస్క్: యాదాద్రి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం తిరుమలాపూర్ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్.. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు తెలియచెప్పే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మీద సీఎం విమర్శలు, సెటైర్లు సంధించారు. సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన అంశాల విషయానికొస్తే.. 'తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం. యాదాద్రి పేరుని యాదగిరిగుట్టగా మార్చాం. తిరుమల మాదిరిగా యాదగిరిగుట్ట అభివృద్ధి, టీటీడీ మాదిరిగా వైటీడీ ఏర్పాటు చేశాం. 60 కిలోల బంగారంతో ఆలయ గోపుర నిర్మాణం, కొండపై భక్తులు నిద్రించేలా, ఆటోలు నడిచేలా చేశాం. త్వరలో యాదగిరిగుట్ట ఆలయ కమిటీ ఏర్పాటు చేస్తాం. స్థానిక విద్యాసంస్థలను వర్సిటీ స్థాయికి తీసుకెళ్తాం.' అని ప్రసంగంలో పేర్కొన్నారు. గంధమల్ల ప్రాజెక్టును గతంలో ఎందుకు పూర్తిచేయలేదని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్, గత బీఆర్ఎస్ సర్కారుని నిలదీశారుఇంకా సభలో సీఎం ఏం మాట్లాడారంటే.. 'నల్లగొండ రైతుల కష్టాలు తీర్చుతాం. కమీషన్ల కోసమే గత ప్రభుత్వం కాళేశ్వరం కట్టింది. మూసీ ప్రక్షాళన చేసి చూపిస్తాం. గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతాం. పేదల ఇళు కూలగొడుతున్నామంటూ విష ప్రచారం చేశారు. మూసీ నది ప్రక్షాళనను అడ్డుకుంటున్నారు. మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం. సబర్మతి, గంగా నదులు ప్రక్షాళన చేస్తున్నప్పుడు.. మూసీ ప్రక్షాళన ఎందుకు చేయకూడదు?. మూసీ ప్రాంతంలో ప్రజల కష్టాలు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా?. నల్గొండ జిల్లా రైతులు బాగుపడకూడదనే %దీ=వా% కుట్ర పన్నుతోంది. %వాాదీజ%ని గత %దీ=వా% ప్రభుత్వం పట్టించుకోలేదు'. అని ప్రతిపక్ష %దీ=వా% పార్టీపై విరుచుకుపడ్డారు. అటు ప్రతిపక్షపార్టీ %దీ=వా% పైన సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు. అది బీఆర్ఎస్ కాదు.. అది %ణ=వా%(దెయ్యాల రాజ్య సమితి)పార్టీ అంటూ ఎద్దేవా చేశారు. '%దీ=వా%లో దెయ్యాలు ఉన్నాయని కవితే అన్నారు. ఇంటి ఆడబిడ్డే దెయ్యాలు ఉన్నాయి అంటే నోరు విప్పని పరిస్థితి.. కొరివి దెయ్యాలను తెలంగాణ పొలిమేర దాటేవరకు తరిమికొట్టాలి.. పదేళ్లపాటు తెలంగాణను దోచుకుతిన్నారు. బంగారు తెలంగాణ ముసుగులో బొందలగడ్డ చేశారు. తెలంగాణను బొందలగడ్డ చేసిన ప్రతి వెధవ మాట్లాడుతున్నాడు. తెలంగాణను రూ.8 లక్షల కోట్ల అప్పుల ఊబిలో పడేశారు. పదేళ్లు దోచుకుతిన్న మీరా.. నన్ను ప్రశ్నించేది?. యాదగిరిగుట్టలో అపచారం వల్లే గత ప్రభుత్వం మూల్యం చెల్లించుకుంది. గతంలో చేసిన పాపాల వల్లే కిందపడి మక్కెలు ఇరగ్గొట్టుకున్నారు. వాసాలమర్రిని ఆదర్శ గ్రామం చేస్తామని చెప్పి ఇళ్లు కూల్చేశారు. ఎర్రవల్లికి రోడ్డు వేసుకునేందుకే వాసాలమర్రిని కూల్చేశారు' అని రేవంత్ విపక్ష బీఆర్ఎస్‌పై ధ్వజమెత్తారు.

## మోదీకి కెనడా ప్రధాని కార్నె

# ఫోన్ కాల్



న్యూఢిల్లీ, జూన్ 6: కెనడాలో ఈ నెలలో జరగనున్న 51వ %+%7 శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకానున్నారు. ఈ మేరకు మోదీ శుక్రవారం (జూన్ 6) ఎక్స్ వేదికగా ప్రకటించారు. కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నే నుంచి కాల్ అందుకోవడం సంతోషంగా ఉందని ట్వీట్ చేశారు. ఇటీవల జరిగిన కెనడా ఎన్నికల్లో ఆయన సాధించిన విజయాన్ని అభినందించారు. జూన్ చివర్లో కననాస్కిస్‌లో జరిగే %+%7 శిఖరాగ్ర సమావేశానికి ఆహ్వానం పంపినందుకు కార్నేకు మోదీ ధన్యవాదాలు తెలిపారు.శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశాలుగా భారత్ %-% కెనడా ఎదుగుతున్నాయని, పరస్పర గౌరవం, ఉమ్మడి ఆసక్తుల ద్వారా మార్గనిర్దేశం చేస్తూ నూతన శక్తితో కలిసి పనిచేస్తాయని అన్నారు. శిఖరాగ్ర సమావేశంలో మా సమావేశం కోసం ఎదురు చూస్తున్నానని ప్రధాని మోదీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ 15 నుండి 17 వరకు కెనడాలో జరగనున్న %+%7 శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీ హాజరుకారనే పుకార్ల నేపథ్యంలో తాజా పరిణామం ఆసక్తికరంగా మారింది.

# కాళేశ్వరం కమిషన్ విచారణకు ఈటల రాజేందర్..



ఇవాళ కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్లనున్నారు ఈటల రాజేందర్. ఉదయం 10గంటలకు కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరుకానున్నారు ఈటల. కాళేశ్వరం అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఈటలను ప్రశ్నించనున్నారు. ఆర్థిక అంశాలపై ఈటలను క్రాస్ ఎగ్జామిన్ చేయనుంది కమిషన్. %చీణూూ% నివేదిక ఆధారంగా ప్రశ్నలు సంధించే అవకాశం ఉందని సమాచారం. డిజైన్-నాణ్యత లోపాలు, అవకతవకలపై ప్రధానంగా విచారణ జరగనుంది.బూర్గుల రామకృష్ణారావు భవన్‌లో ఉన్న కమిషన్ కార్యాలయంలో విచారణకు హాజరు కానున్నారు..ఈటల రాజేందర్. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణం జరుగుతున్న సమయంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న ఈటల రాజేందర్ కీలక కమిటీల్లో సభ్యుడిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో అప్పటి ప్రభుత్వ నిర్ణయాలపై కమిషన్ 2లో

# ఉత్తమ్ ఏం చెప్పినా అబద్ధమే..



సిద్ధిపేట, జూన్ 6: రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ సమావేశం నిరాశపరిచిందని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని... దీనికి కేబినెట్‌లో అయిదు గంటల చర్చ చేశారని వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోందన్నారు. తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఉద్యోగస్తులపై సర్కార్ కేసులు పెడుతోందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మించిపోయారని వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ కుమార్ ఏది మాట్లాడినా అబద్ధమే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రాప్ హాలిడే ప్రకటించిందన్నారు. 65 టీఎంసీల నీటిని ఉపయోగించకుండా చేసింది ఉత్తమ్ అంటూ ఆరోపించారు. నీతి ఆయోగ్ మీటింగ్‌లో ప్రధానిని రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు.

# 5,000 దాటిన కొవిడ్ కేసులు.

న్యూఢిల్లీ: దేశంలో కొవిడ్ కేసుల సంఖ్య 5,000 దాటిందని, కేరళపై ఈ ప్రభావం ఎక్కువగా ఉందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శుక్రవారం నాడు తెలిపింది. ఒకే రోజులో సుమారు 500 కేసులు పెరగడంతో మొత్తం కేసుల సంఖ్య 5,364కు చేరినట్టు వెల్లడించింది. గత 24 గంటల్లో నలుగురు మృతిచెందినట్టు పేర్కొంది. ఆరోగ్య శాఖ గణాంకాల ప్రకారం, అత్యధికంగా కేరళలో 1,679 కేసులు నమోదు కాగా, ఆ తర్వాత స్థానంలో గుజరాత్ (615), పశ్చిమబెంగాల్ (596), ఢిల్లీ (592) ఉన్నాయి. గత 24 గంటల్లో కేరళలో ఇద్దరు మరణించగా.. కర్ణాటక, పంజాబ్‌లలో ఒకరి చొప్పున మృతిచెందారు. కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో అన్ని రాష్ట్రాలూ ఆక్సిజన్, ఐసోలేషన్ పడకలు, వెంటిలేటర్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆరోగ్య శాఖ సూచించింది. చాలా కేసుల్లో తీవ్రత చాలా తక్కువగానే ఉందని, ఇళ్లలో జాగ్రత్తలు తీసుకుని తగ్గించుకోవచ్చని తెలిపింది. అయితే కేసులు పెరిగితే సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కోరింది.కేసులు పెరుగుతున్న దృష్ట్యా ఫెసిలిటీ-లెవల్ ప్రిపేర్డ్‌నెస్ కోసం కేంద్రం మాక్ డ్రిల్స్ నిర్వహిస్తోంది. ఈ ఏడాది జనవరి నుంచి 4,727 కేసులు రిపోర్ట్ కాగా, 55 మరణాలు సంభవించినట్టు అధికారులు ధ్రువీకరించారు. మే 22 నుంచి దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 257గా ఉంది. కొవిడ్ పరిస్థితి, సన్నద్ధత కోసం తీసుకోవాల్సిన చర్యలపై అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రతినిధులతో జూన్ 2, 3 తేదీల్లో డీజీహెచ్ఎస్ డైరెక్టర్ డాక్టర్ సునీత శర్మ అధ్యక్షత సాంకేతిక సమీక్షా సమావేశం జరిగింది. డిజాస్టర్ మేనేజిమెంట్ సెల్, ఈఎంఆర్ సెల్, ఎన్సీడీసీ, ఐసీఎంఆర్, ఐడీఎస్‌పీ, ఢిల్లీ సెంట్రల్ గవర్నమెంట్ ఆసుపత్రుల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# బనకచర్లపై ఘాటుగా స్పందించిన మంత్రి ఉత్తమ్



హైదరాబాద్, జూన్ 06: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి నదిపై నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌పై తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ 2లో

# 15 రోజులకోసారి తెలంగాణ కేబినెట్ సమావేశాలు..

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతినెలా రెండుసార్లు కేబినెట్? సమావేశాలు నిర్వహించనుంది. 15 రోజులకోసారి (15 %ఘుఎం%) మంత్రివర్గ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి నిర్ణయించారు. విధానపరమైన నిర్ణయాల విషయంలో ఆలస్యం లేకుండా వేగం పెంచాలని.. అందుకే రెండు మూడు నెలలకోసారి కాకుండా క్షేత్రస్థాయిలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా కేబినేట్?లో సమీక్ష చేయాలని నిర్ణయించారు. మంత్రులతో ఎప్పటికప్పుడు చర్చించేందుకు వీలుగా రెండు వారాలకోసారి మంత్రి వర్గ సమావేశం ఉండేలా ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.



ప్రతి నెలలో మొదటి, మూడవ శనివారం రోజున మంత్రివర్గ సమావేశం నిర్వహించేందుకు ఆలోచన చేస్తున్నారు. కాగా ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత 2లో

# సంపాదకీయం

పార్లమెంటులో (3 ఫిబ్రవరి 2025న) నా ఉపన్యాసంలోను, అనంతరం విలేఖర్ల సమావేశంలోను గత ఏడాది నవంబర్‌లో మహారాష్ట్ర విధానసభ ఎన్నికలను నిర్వహించిన తీరు తెన్నుల పట్ల ఆందోళన వ్యక్తం చేశాను. మన దేశంలో ఎన్నికలు ఎప్పుడు, ఎక్కడ జరిగినా వాటి సక్రమ, నిష్పాక్షిక నిర్వహణను ప్రతిసారీ కానప్పటికీ అనేకసార్లు శంకించాను. చిన్నతరహా మోసం గురించి నేను మాట్లాడడం లేదుబీ మన జాతీయ సంస్థలను కైవసం చేసుకోవడంతో సహా సంభవిస్తున్న భారీ వంచనపై నా వ్యాకులతను వ్యక్తం చేస్తున్నాను. ఏమిటా వంచన? ఎన్నికల ఫలితాలను కుతంత్రంతో అనుకూలంగా మార్చుకోవడమే ఆ మోసం. అవును, మన ఎన్నికలలో పెద్ద ఎత్తున రిగ్గింగ్ జరుగుతోంది. అంతకు ముందు కొన్ని ఎన్నికల ఫలితాలు విద్దూరంగా ఉన్నా 2024 మహారాష్ట్ర విధానసభ ఎన్నికల ఫలితాలు అసాధారణంగా ఉన్నాయి. ఆ అనూహ్య ఫలితాలు నన్నూ, మరెందరినో దిగ్భ్రాంతి పరిచాయి. విజయంపై ఆశోపహతులయినవారు తెంపరితనంతో భారీ రిగ్గింగ్‌కు పాల్పడి సాధించిన ఫలితాలవి. ఆ వంచనను కప్పిపుచ్చేందుకు సకల ప్రయత్నాలు చేసినప్పటికీ దాచిన వాస్తవాలు అన్నీ ఎలాంటి అనధికారిక మూలాధారాల ఆలంబనతో పనిలేకుండా అధికారిక గణాంకాల నుంచే బహిర్గతమయ్యాయి. అంచెలంచెలుగా ఆ అక్రమానికి పాల్పడేందుకు అనుసరించిన వ్యూహాలు, పద్ధతులు, ప్రక్రియలూ వెల్లడయ్యాయి. ఆ ఎన్నికల అక్రమం ఎలా మొదలై, ఎలా పరిపూర్తి అయిందో విపులంగా చూద్దాం. ప్రథమ పర్వం%-% ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించే అధికారులను నియమించే ప్యానెల్‌ను మార్చివేయడం: ఎన్నికల కమిషనర్లను ప్రధానమంత్రి, హోం మంత్రి 2:1 మెజారిటీతో ఫలప్రదంగా ఎంపిక చేయడాన్ని 2023 ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం సుసాధ్యం చేసింది. ఆ నియమకాలపై నిర్ణయం తీసుకునే త్రిసభ్య ప్యానెల్‌లో మూడో సభ్యుడు అయిన ప్రతిపక్ష నాయకుడి సూచన ప్రతిసారీ మెజారిటీ ఓట్లతో తిరస్కృతమవుతుంది.ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసే ప్యానెల్‌లో భారత ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేంద్ర కేబినెట్ మంత్రికి స్థానం కల్పించిన నిర్ణయం న్యాయబద్ధమైనది కాదు. నైతిక సమంజసత్వం లోపించిన నిర్ణయమది.రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘంలో తటస్థ మధ్యవర్తిని తొలగించేందుకు ఉన్నత పదవులలో ఉన్నవారు సంబంధిత నియామకాల చట్టాన్ని మార్చేందుకు పనిగట్టుకుని ఎందుకు ప్రయత్నించారు? ద్వితీయ పర్వం%-% నకిలీ ఓటర్లతో ఓటర్ల జాబితాను విస్తరించడం: 2019 విధానసభ ఎన్నికలలో మహారాష్ట్రలో నమోదైన ఓటర్ల సంఖ్య (ఎన్నికల సంఘం డేటా ప్రకారం) 8.98 కోట్లు. ఐదు సంవత్సరాల అనంతరం 2024 లోక్‌సభ ఎన్నికలకు ఆ ఓటర్ల సంఖ్య 9.29 కోట్లకు పెరిగింది. అయితే కేవలం ఐదు నెలల తరువాత నవంబర్ 2024 విధానసభ ఎన్నికల నాటికి ఆ ఓటర్ల సంఖ్య 9.70 కోట్లకు పెరిగింది. ఐదు సంవత్సరాల పాటు అతి నెమ్మదిగా 31 లక్షలు పెరిగిన ఆ ఓటర్ల సంఖ్య కేవలం ఐదు నెలల్లో, అవును ఐదు నెలల్లోనే 41 లక్షలకు ఉరుకులు పరుగులు తీసింది! ఇదొక ఆశ్చర్యకరమైన పెరుగుదల. ఇదెంత అపురూపమైన విషయమంటే నమోదైన మొత్తం ఓటర్లు 9.70 కోట్ల మంది కాగా ప్రభుత్వ సొంత అంచనాల ప్రకారమే మహారాష్ట్రలోని మొత్తం వయోజనులు 9.54 కోట్ల మంది మాత్రమే! తృతీయ పర్వం%-% జాబితాలో పెరిగిన ఓటర్ల సంఖ్య కంటే పోలింగ్‌లో పాల్గొన్న ఓటర్ల సంఖ్య ఎక్కువ కావడం: ఓటుహక్కు వినియోగించుకున్నవారికి, పరిశీలకులకు నవంబర్ 2024 మహారాష్ట్ర విధానసభ ఎన్నికల పోలింగ్ యథాప్రకారం మామూలుగానే కన్పించింది. ఎన్నికలు జరిగిన ప్రతిచోటా ఎప్పుడూ సంభవించినట్టుగానే ఆ దినం మహారాష్ట్రలో ఎల్లెడలా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి ఓటు వేసి ఇళ్లకు వెళ్లిపోయారు. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ కేంద్రాలలోకి ప్రవేశించిన వారిని ఓటు వేసేంతవరకు అక్కడే ఉండిపోవడానికి అనుమతించారు.అయితే, ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద కొండవీడు చాంతాడులా బారులు తీరినట్లు గానీ, పెద్ద సంఖ్యలో గుమిగూడినట్లుగానీ పత్రికలు, ప్రసార సాధనాలు వెల్లడించనేలేదు. అయితే ఎన్నికల సంఘం భోగట్టా ప్రకారం ఓటు వేసేందుకు ఓటర్లు కిలోమీటర్ల పొడవునా బారులు తీరారు. సాయంత్రం 5 గంటల సమయానికి 58.22 శాతం మంది తమ ప్రజాస్వామ్య హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ వ్యవధి ముగిసిపోయినప్పటికీ ఓటు వేసేందుకు మరింత మంది పోలింగ్ కేంద్రాలకు వస్తూనే ఉన్నారు. మొత్తం ఓటర్లలో 66.05 శాతం మంది ఓటు వేశారని ఎన్నికల సంఘం ఆ మరుసటి ఉదయం వెల్లడించింది. పోలింగ్ వేళలు ముగిసిన తరువాత కూడా 7.83 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపింది.

## కాళేశ్వరం కమిషన్ విచారణకు ఈటల రాజేందర్..

ఆరా తీయనుంది. ఈ మేరకు ఇప్పటికే సంబంధిత ప్రశ్నావళిని సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రాజెక్టు నిర్మాణానికి అప్పట్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పలు కమిటీలకు ఈటల నేతృత్వం వహించగా..మరికొన్ని కమిటీల్లో ఆయన సభ్యుడిగా ఉన్నారు. ఈ వ్యవహారాల్లో ఈటల పాత్రపై కమిషన్ ప్రశ్నించనుంది. కమిషన్ ఎదుట ఈటల ఇవ్వనున్న వాంగ్మూలం విచారణలో కీలకంగా మారే అవకాశం ఉంది. ఇప్పటికే కమిషన్ విచారణ తుది అంకానికి చేరుకుంది. ఈటల రాజేందర్ విచారణ అనంతరం..ఈ నెల 9న మాజీ మంత్రి హరీశ్‌రావు, 11న మాజీ సీఎం కేసీఆర్‌ను కమిషన్ ప్రశ్నించనుంది. కాగా, నేడు కాళేశ్వరం కమిషన్ ముందు హాజరుకానున్న ఈటల ఏం చెప్పబోతున్నారు అనే దానిపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది.

## 15 రోజులకోసారి తెలంగాణ కేబినెట్ సమావేశాలు..

ఇప్పటి వరకు 17 సార్లు కేబినేట్? భేటీలు జరిగాయి. కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం యాదాద్రి జిల్లాలోని ఆలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. నియోజకవర్గంలో రూ.1,500 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. ఇందిరమ్మ ఇళ్లు, తదితర సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. అనంతరం తుర్కపల్లి మండలం తిర్మలాపురంలో నిర్వహించనున్న బహిరంగ సభకు హాజరవుతారు. సభకు 60వేల మంది హాజరవుతారన్న అంచనాలతో కాంగ్రెస్ నేతలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ



**హనుమకొండ జూన్ 6 నమస్తే హైదరాబాద్** వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముస్లిం సోదర, సోదరీమణులకు ఈద్ ఉల్ అధా (బక్రీద్ )పండుగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. "దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ.. ఈ పండుగ జరుపుకొంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదర భావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుంది" అని అన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు. అల్లా దయతో ప్రజలు సుబిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్ల శ్రీరాములు



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు. దేవరుప్పుల మండలంకామారెడ్డి గూడెం యువజన కాంగ్రెస్ నాయకులు చింత సందీప్-ఉమ వివాహం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ వివాహానికి హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు నూతన వధూవరులను అక్షంతలతో ఆశీర్వదించిన దేవరుప్పుల మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, దేవరుప్పుల మండలం యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న, పులిపంపుల భాస్కర్, దౌపటి నరసింహ, చింత శేఖర్,చింత సోమశేఖర్,మొగుళ్ళ హరీష్,, సోషల్ మీడియా కోఆర్డినేటర్ లొడంగి అశోక్, మోసంపల్లి సాత్విక్, పులిగిల్ల అఖిల్, జిలకర కిషన్,ఎల్లబోయిన నాగేష్, చింత గణేష్, ఓడపల్లి రామ్, కుమారు,చింత బంటి, తదితరులు,పాల్గొన్నారు.

## బనకచర్లపై ఘాటుగా స్పందించిన మంత్రి ఉత్తమ్

కుమార్ రెడ్డి మరోసారి స్పందించారు. శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. బనకచర్లతో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, సెంట్రల్ వాటర్ కమిషన్, అపెక్స్ కౌన్సిల్ నిబంధనలకు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి విరుద్ధమని స్పష్టం చేశారు. అంతేకాదు.. అంతర్రాష్ట్ర జల విధానానికి సైతం ఈ ప్రాజెక్ట్ విరుద్ధమన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించదని ఆయన పునరుద్ఘాటించారు.ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ఈ బనకచర్ల ప్రాజెక్ట్ విషయాన్ని ఇప్పటికే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తోపాటు జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు వేర్వేరుగా లేఖల ద్వారా వివరించామని ఆయన గుర్తు చేశారు. అయితే తమకు ఏపీ నుంచి ఎలాంటి ప్రతిపాదన రాలేదని.. ఒక వేళ వస్తే అన్ని నిబంధనలను పరిశీలిస్తామంటూ తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ గత నెలలో లేఖ ద్వారా స్పష్టం చేశారని వివరించారు.అలాగే ఈ అంశంపై చట్టప్రకారం ముందుకు వెళ్తామని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ తమకు హామీ ఇచ్చారన్నారు. అయితే ఈ ప్రాజెక్ట్ విషయంలో ఏపీ ఉల్లంఘనలను పూర్తిగా సదరు లేఖల్లో సమగ్రంగా వివరించామని చెప్పారు. ఇక కేంద్రం చట్ట విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్‌కు సహకరిస్తుందని అయితే తాము అనుకోవడం లేదన్నాని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగితే.. తాము ఎంత వరకైనా పోరాడతామని స్పష్టం చేశారు. హక్కుల కోసం తెలంగాణ ప్రభుత్వం రాజీ లేని పోరాటం చేస్తుందన్నారు. ఈ అంశంలో వెనక్కి తగ్గేదే లేదని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంలో కేంద్ర మంత్రులు, బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు జోక్యం చేసుకుని కేంద్రాన్ని ఒప్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.కృష్ణా జలాల విషయంలో అన్యాయం జరుగుతుంటే గత పదేళ్లుగా బిఆర్ఎస్ పార్టీ సహకరించిందని విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ వాటా 724 టీఎంసీ.. ఏపీకి వెళితే.. విభజన అనంతరం బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 1,254 టీఎంసీల కృష్ణ జలాలు ఏపీకి తరలించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో వృథా ఖర్చు చేయకుంటే.. కృష్ణా ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేవని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు.

తుమ్మిడిహట్టి దగ్గర కాకుండా.. మేడిగడ్డ వద్ద ప్రాజెక్ట్ నిర్మించడం ద్వారా రూ. 68 వేల కోట్లు కాళేశ్వరం నిర్మాణానికి అదనపు ఖర్చు అయ్యిందన్నారు. కృష్ణా జలాల అంశంలో తెలంగాణకు అన్యాయం చేసింది బిఆర్ఎస్ పార్టీ కాదా? అని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. 512 టీఎంసీ ఏపీకి.. తెలంగాణకు 299 టీఎంసీ కేటాయించాలంటూ సంతకం పెట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వం కదా ? అని ఆయన సూటిగా ఆ పార్టీ నేతలను నిలదీశారు. బీఆర్ఎస్ నేతలు అప్పుడు మోసం చేసి.. ఇప్పుడు నాటకాలు ఆడుతున్నారంటూ ఆ పార్టీ నేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిప్పులు చెరిగారు.

## ఘనంగా రెడ్డి రాజుల రమేశ్ జన్మదిన వేడుకలు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల నాయకుడు రెడ్డిరాజుల రమేశ్ జన్మదిన వేడుకలను దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో సింగరాజు పల్లి గ్రామ సమీపంలో ఉన్న వివేరా దాబాలో నిర్వహించగా ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్,మండల నాయకులు తోటకూరి పాండు కృష్ణ, ఓడపల్లి రవి,దావేర అనిల్ కుమార్,దౌపాటి రవి,జక్కుల గంగరాజు,నర్సయ్య,యాదగిరి,రాజేందర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని ని కలిసిన కన్నా



**నమస్తే హైదరాబాద్ : :** సత్తెనపల్లి శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ని విజయవాడ కార్యాలయంలో మర్యాదపూర్వక కలిసి. సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి గురించి.మరియు ఆరోగ్య శాఖకు .సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

**ఇందిరమ్మ రాజ్యంలో పేదల స్వంత ఇంటి కల నెరవేరబోతుంది**

**ఇల్లు మంజూరు అయిన వాళ్ళు దసరా నాటికీ గృహ ప్రవేశం చేయాలి.**

**ఎమ్మెల్యే కడియం**



**ధర్మసాగర్ (నమస్తే హైదరాబాద్) :** ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం అవుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను ముఖ్యఅతిథిగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విచ్చేసి లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వెల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున నాలుగు విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 18వేల దరఖాస్తులు వస్తే 9వేల మందిని అర్హులుగా గుర్తించారాని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే నాకు చెప్పాలని వాళ్ళ పని నేను చూస్తానని చెప్పారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పపాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఏక కాకంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాకు 500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పు ఉన్నా వాటికీ మిత్తిలు, వాయిదాలు చెల్లీస్తూ, ఇటు సంక్షేమ పథకాలను అటు అభివృద్ధి పనులను కొనసాగిస్తోందని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, తహసీల్దార్, సదానందం ఎంపిడివో, అనిల్ కుమార్ ఇతర అధికారులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి సొంతింటి కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి

- అవినీతికి తావు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరిగింది
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకుఎంపిక సాకరించిన గ్రామ, మండల నాయకులకు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు
- రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో జరగని విధంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో 90 శాతం ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి
- అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తాం
- ఇందిరమ్మ ఇళ్ల కోసం డబ్బులు ఇస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిని జైలుకు పంపిస్తా
- అందరం కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాం. పాత, కొత్త అనే విషయాన్నీ మర్చిపోయి పార్టీని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలన్నారు
- రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే విధంగా మనందరం సమిష్టిగా కలిసి పని చేద్దామని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పిలుపునిచ్చారు





**నమస్తే హైదరాబాద్ :** పర్వతగిరి మండల కేంద్రం లోని గాయత్రి ఫంక్షన్ హాల్ నందు పర్వతగిరి మండల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, ఎంపీ కడియం కావ్య జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో కలిసి 249 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సుమారు 12 కోట్ల 45 లక్షల రూపాయలు విలువ గల మంజూరు పత్రాలను అందజేశారు.

తొలుత ఎమ్మెల్యే నాగరాజు కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి మహిళల కోలాటాల నడుమ తమ అభిమాన నాయకుడినీ ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:–

వర్ధన్నపేట నియోజకవర్గంలో 90శాతం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, ఎక్కడా అవినీతి లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ఇందుకు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు, గ్రామ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో పదవులు, పథకాలు అమ్ముకున్నారని, కానీ ఇప్పుడు అలా కాదని అన్నారు. ఎదుటి వారు తప్పుచేశారని మనం చేయవద్దని, మనం నిజాయితీగా పని చేద్దామని, పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికీమనకు తోచిన సహాయం చేద్దామని పిలుపునిచ్చారు. గ్రామాలలో అందరినీ సమన్వయం చేసుకొని సమిష్టి నిర్ణయంతో లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. వచ్చే మూడు ఏళ్లలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని హామీ ఇచ్చారు. ఎక్కడా, ఎవరికీ నయా పైసా ఇవ్వొద్దని సూచించారు.గత 10 బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకున్న సొమ్ము అంతా సోషల్ మీడియాలో పెట్టి కాంగ్రెస్ పార్టీ మీద బుద్ధి జల్లే ప్రయత్నం చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ నాటకాలు ఆడుతూ ఇప్పుడు కొత్తగా లిక్కర్ రాని అలియాస్ కవిత మళ్లీ తెలంగాణలో దోచుకునేందుకు జాగృతి అని మళ్ళీ తెర మీదికి వస్తున్నారు తస్మాత్ జాగ్రత్త తెలంగాణ ప్రజలు మీ మాటలు విని మోసపోవడానికి ఎవరు లేరు



మా నాయకుడు రేవంత్ రెడ్డి ని విమర్శించే ముందు ఒకసారి నిన్ను నువ్వు ఆలోచించుకో కవిత తస్మాత్ జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే తెలంగాణ సమాజం మిమ్మల్ని ఎవరు క్షమించరు అయ్యా బిడ్డ కలిసి ఆడుతున్న నాటకాలన్నీ ప్రజలందరూ గమనిస్తున్నారు మీ పార్టీకి పుట్టగతులు లేకుండా ప్రజలు తగిన బుద్ధి చెప్పిన కూడా మీకు సిగ్గు రావడంలేదన్నారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేసే త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివ, హౌసింగ్ పీడీ, ఏఈ, డిఈ అధికారులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు..

**నమస్తే హైదరాబాద్ :** బక్రీద్ పర్వదినం సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని,ఈ పర్వదినాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం ఘనంగా జరుపుకుంటుందని, ఈ మాసంలో పవిత్ర హజ్ యాత్ర కొనసాగుతుందని తన సందేశంలో ఎమ్మెల్యే నాగరాజు గారు పేర్కొన్నారు.మహ్మద్ ప్రవక్త బోధనలు మానవాళికి నాడు,నేడు, ఏనాడైనా ఆచరణీయం,అనుసరణీయం అని... ప్రేమ, శాంతి,సహనం,దయ,కరుణ,సత్యం గురించి ఉద్భోదించారని చెప్పారు. నేడు ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పదేళ్ల పాలనలో జరిగిన విధ్వంసానికి స్వస్తి పలుకుతూ శాంతిభద్రతలు సజావుగా ఉన్నాయని,మైనారిటీల సంక్షేమం,అభ్యున్నతికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే నాగరాజు గారు తెలిపారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా తెలంగాణ ముస్లిం సమాజానికి ఎమ్మెల్యే నాగరాజు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.పండుగను కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి ప్రశాంత వాతావరణంలో ఘనంగా బక్రీద్ పర్వదినం జరుపుకోవాలని,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అని ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు..



# హత్య కేసును చేదించిన వేటపాలెం పోలీసులు

చీరాల డి.ఎస్.పి మహమ్మద్ మోయిన్




**నమస్తే హైదరాబాద్ :** వేటపాలెం: వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ పరిధిలో ప్రమీల అనే మహిళ హత్య చేయబడిన నేపథ్యంలో హత్య వివరాలను శుక్రవారం డిఎస్పి మహమ్మద్ మెయిన్ మీడియాకు వెల్లడించారు. మృతురాలు ప్రమీల భర్త ఏడుకొండలు చనిపోయినట్లు చెప్పారు. ఈ క్రమంలో ఆమె నిజాంపట్నం నుంచి వలసపై వచ్చిన ఈగ వెంకటేశ్వర్లతో పరిచయం పెంచుకున్నట్లు చెప్పారు. కొన్నాళ్లు వారి సాన్నీ హిత్యం తర్వాత వెంకటేశ్వర్లు ఇంటి దగ్గరలోనే ఉండే రాములమ్మను రెండో వివాహం చేసుకున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో వెంకటేశ్వర్లకు బావ వరుస అయ్యే నాగబాబుతో ప్రమీల పరిచయం పెంచుకుందని డీఎస్పీ తెలిపారు. వారి మధ్య శారీరిక సంబంధం అనంతరం ప్రమీల నాగబాబును పెళ్లి చేసుకోమని ఒత్తిడి చేసిందని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆమె అడ్డు తొలగించుకోవాలని ఉద్దేశంతో నాగబాబు మరియు ఆమెతో మొదటి సంబంధం ఉన్న ఈగ వెంకటేశ్వర్లు కలిసి ఆమెకు ను ద్విచక్ర వాహనంపై నిర్మానుష ప్రదేశానికి తీసుకు వెళ్లినట్లు తెలియజేశారు. అదే అదునుగా




భావించి ఆమెకు మద్యం తాగించి చంపినట్లు చెప్పారు. అనంతరం వారి వద్ద తెచ్చుకున్న ఫ్లెక్సీలో శవాన్ని ఉంచి రోశయ్య కాలనీ సమీపంలో గొయ్యి తీసి పాతిపెట్టినట్లు తెలియజేశారు. మృతురాలి అత్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సాంకేతిక పరిజ్ఞానంతో ముద్దాయిలను అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి మహమ్మద్ మెయిన్ తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరుచుతున్నట్లు చెప్పారు.

# చీరాల రామ్ నగర్ లో ఎక్సైజ్ దాడులు




**నమస్తే హైదరాబాద్ :** చీరాల: చీరాల ప్రొహిబిషన్ %ఒ% ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగేశ్వరరావు మరియు వారి సిబ్బంది మరియు %ూఖీ% మంగళగిరి సిబ్బంది మరియు బాపట్ల %జూుఖీ% సిబ్బంది మరియు చీరాల పొలిసు సిబ్బంది మరియు రెవిన్యూ అధికారులతో కలిసి శుక్రవారం చీరాల మండలం లో గల వివిధ ప్రదేశాలలో ఎక్సైజ్ దాడులు నిర్వహించి రామ్ నగర్ గ్రామమునకు దగ్గర గల కుందేరు వాగు వద్ద గల చిల్లచేట్ల వద్ద 200 లీటర్ల బెల్లపు ఊటను గుర్తించి అక్కడే ద్వంసం చేయడం జరిగినది. మరియు రామ్ నగర్ గ్రామం 2 వ లైన్ లొ గల దేవరకొండ ప్రవీణ్ ఇంటి వద్ద రెండు బులుగు రంగు డ్రమ్ములు కలిగి వాటి నిండా బెల్లపు ఊట కలదు మొత్తం 2�ెి50=100 లీటర్ల బెల్లం ఊట కలదు. ప్రస్తుతము సదరు ముద్దాయి పరారిలో ఉన్నాడు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆధ్వర్యంలో దేవాంగ విద్యార్థులకు ఘనా సత్కారం.



**నమస్తే హైదరాబాద్ :** వేటపాలెం: శుక్రవారం దేశాయిపేట పంచాయతీ ఆమోదగిరి పట్నం శివాలయంలో రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు వూటుకూలు సుబ్రహ్మణ్య స్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇటీవల ఇంటర్మీడియట్ పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన గుత్తి బాల సుహైలా హన్సిని ఇంటర్మీడియట్ బైపిసి మొదటి సంవత్సర ఫలితాల్లో రాష్ట్ర తృతీయ ర్యాంకు 434/440, దేవన గీతిక ఇంటర్మీడియట్ ఎంపీసీ మొదటి సంవత్సర ఫలితాల్లో రాష్ట్రంలో సెకండ్ హ్యాండ్, జిల్లా ఫస్ట్ ర్యాంక్ 467/470 మార్క్స్, సజ్జ దివ్యశ్రీ పదవ తరగతి ఫలితాల్లో జిల్లా ఫస్ట్ ర్యాంక్ స్టేట్ 596/600 మార్క్స్ సాధించిన మాహిళా విద్యార్థులకు ఘన సత్కారం చేసి వారిని అభినందించడం జరిగింది. ఉన్నత విద్య ఐఏఎస్ ఐపీఎస్ లో కాంపిటీషన్స్ లో పాల్గొని మంచి స్థాయిలో చదువు కొని తల్లిదండ్రులు చెప్పిన విధానంలో నడుచుకుని దేవాంగ జాతికి, సంఘానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊటుకూరు సుబ్రహ్మణ్య స్వామి ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు బండారా ఆనంద ప్రసాద్, రాష్ట్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నక్కిన చిన్న వెంకటరాయుడు, రాష్ట్ర దేవాంగ్ సంక్షేమ సంఘం ప్రతినిదులు అల్లక నాగేశ్వరావు, మెట్ల విరత్రావు,రాష్ట్ర అధికార ప్రతినిధి యారాసు అరుణ్ బాబు బాపట్ల జిల్లా దేవాంగ్ సంక్షేమ సంఘం ప్రతినిధులైన బండ్ల బాబు చింతారాము , బొడ్డు రుద్ర మూర్తి భూసం శ్రీనివాసరావు, గుత్తి కోట నాగేశ్వరరావు,నాసిక శివాజీ, నాసిక జగన్, దేవన శివకుమార్ జాగాబత్తిని పోతురాజు , సజ్జా కోటేశ్వరావు పిచ్చుక భార్గవరావు, సజ్జ రామకృష్ణ, బైన రాజేష్, రమేష్ బాబు,మొదలగు వారు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ శుభాకాంక్షలు ఎమ్మెల్సీ తూమాటి మాధవ రావు



**నమస్తే హైదరాబాద్ :** త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదర, సోదరిమణులకు బాపట్ల పార్లమెంటు నియోజక వర్గ పరిశీలకులు , ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు బక్రీద్ పండుగ శుభాకాంక్షలనుతెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కొరకు ప్రతి మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశాన్ని బక్రీద్ మనకు అందిస్తుందని తెలిపారు. , తమకు ఉన్న దాంట్లో నుండి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు. ఆ అల్లాహ్ ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# బక్రీద్ పండుగ త్యాగానికి, మతసామరస్యానికి ప్రతీక..

## ఈ పర్వదినాన్ని సుఖ శాంతులతో జరుపుకోండి - చిత్తూరు ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపిఎస్.



**నమస్తే హైదరాబాద్ :** చిత్తూరు పోలీసు వారి తరుపున ముస్లిం సోదర సోదరీమనులకు బక్రీద్ శుభాకాంక్షలు.బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలు సుఖ శాంతులతో ఈ పర్వదినాన్ని జరుపుకోనేటట్లు చిత్తూరు ఎస్పీ ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడమైనది. ప్రత్యేకంగా గత కొన్ని రోజులుగా ముందస్తు భద్రత చర్యల భాగంగా మసీదుల వద్ద, ముస్లిం ప్రజలు నివసిస్తున్న ప్రదేశాల నందు మత పెద్దలతో పోలీసు అధికారులు సమావేశాలు జరుపుతూ బక్రీద్ పండుగ సందర్బముగా ఎలాంటి సమస్యలు రాకుండా ప్రార్ధన సమయములో మరియు ఇతర కార్యక్రమాలు జరుపునప్పుడు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచిస్తూ విజ్ఞప్తి చేశారు.కావున ప్రజలు క్రింద కనబరిచిన విషయాలను గుర్తుంచుకొని జిల్లా నందు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు వారికి సహకరించవలసినదిగా విన్నపము. అమలులో ఉన్న కౌ ప్రొటెక్షన్ యాక్ట్ 2017 చట్టం ప్రకారము గోవులను వధించడం చట్టరీత్య నేరం.గోవులను ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశంకు తరలిస్తున్న సందర్భాలలో తగిన పత్రాలను వుంచుకొనవలను.శాంతి భద్రతల సమస్యలు, మత సంఘర్షణలను ఉత్పన్నం అయ్యే విధంగా ఎవ్వరు ప్రవర్తించకూడదు, "ప్రేరేపించకూడదు". అలా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కటిన చర్యలు తీసుకొనబడును. సోషియల్ మీడియా నందు మతసంఘర్షణలు తలెత్తే పోస్టులు పెట్టకండి.పుకార్లను నమ్మవద్దు, అపోహాలు, వదంతులను నమ్మి చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయరాదు.ఎక్కడైనా ఏదైనా అసాంఘిక, అనైతిక కార్యక్రమాలు జరుగుతుంటే డయల్ 112 లేదా పోలీస్ వాట్స్యాప్ నెంబర్ 9440900005 కి తెలియజేయండి. ప్రజాశాంతి పెంపొందించటంలో పోలీసు వారికి సహకరించండి..

# అనంతగిరి మండలం మరియు గ్రామ పరిసరాల పశువుల యజమానులకు హెచ్చరిక



**నమస్తే హైదరాబాద్ :** ఇష్టానుసారంగా పశువులను వదులుతున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ ఓ ప్రకటన ద్వారా హెచ్చరించారు. పశువులను విచ్చలవిడిగా వేసవి కాలం కావడంతో, పంట పొలాలన్నీ ఖాళీగా ఉన్నాయని వదిలి వేయుట కారణంగా ప్రజలు, ప్రయాణికులు వాహనములో రాకపోకలకు తీవ్ర అవరోధం కలుగుతు ప్రమాదాలకి గురి అవుతున్నారు. ఈ యొక్క ప్రమాదంలో మనుషులు మృతి చెందడం మరియు తీవ్రంగా గాయపడటం జరుగుతుంది. ఆ యొక్క ప్రమాదాలకి కారణమైన నిర్లక్ష్యపు పశువుల యజమానులపై చట్టపరంగా కేసులు నమోదు చేయబడుతాయి. అలాగే ఈ యొక్క ప్రమాదాలలో వాహనాలు మరియు ఆ యొక్క పశువులు కూడా తీవ్రంగా నష్టపోతున్నాయి. కావున పశువుల యాజమానులు తమకు సంబందించిన పశువులను కాపల దారులు లేకుండా రోడ్లపై వదిలి వేయరాదు. సాయంత్రం తప్పక తమ యొక్క ప్రదేశాల్లో వాటిని జాగ్రత్తపరుచుకోవాలి. ఈమేరకు యజమానులు మేత మేపేందుకు కాపురుల సంరక్షకులలోనే ఉంచాలని సూచించారు. ఎస్సై అనంతగిరి.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**నమస్తే హైదరాబాద్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను దివ్యాంగులు పూర్తిస్థాయిలో ఉప యోగించుకోవాలని జోగుళాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఐడీవోసీ సమావేశపు హాలులో మహిళ, శిశు సంక్షేమ, వయో, దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అలిమ్కో సంస్థ ద్వారా జిల్లాలోని 93 మంది దివ్యాంగులకు రూ. 21.27 లక్షలలో 114 ట్రై సైకిళ్లను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డితో కలిసి కలెక్టర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, జి ల్లా సంక్షేమాధికారి సునంద, ఆల్మికో ప్రతినిధి సునీతదాస్, దివ్యాంగులు ఉన్నారు.

## జడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి పాఠశాల గ్రంథాలయానికి 6 వేల రూపాయల విలువగల పుస్తకాలను అందజేసిన ఉపాధ్యాయులు భూక్య హరిలాల్, జలగం రఘువీర్

**నమస్తే హైదరాబాద్ :**
ఈరోజు వర్ధన్నపేట మండలం జడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి ఉన్నత పాఠశాల గ్రంథాలయ అభివృద్ధికి బాటలు వేస్తూ పాఠశాల ఉపాధ్యాయులు భూక్య హరిలాల్, జలగం రఘువీర్ పోటీ పరీక్షలకు ఉపయోగపడే 6 వేల రూపాయల విలువగల గ్రంథాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు కుమార్, కి అందించడం జరిగింది
ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్చార్జి ఉపాధ్యాయులు రెడ్డి మల్ల వెంకటస్వామి మాట్లాడుతూ ఎంత టెక్నాలజీ పెరిగిన పుస్తకానికి ఉన్న విలువ తగ్గదని కొనియాడుతూ, చినిగిన చొక్కా నైనా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో, ఒక మంచి పుస్తకం 100 మంది స్నేహితులతో సమానం, మనం ఒక్కసారి తలదించి పుస్తకాన్ని చదివితే జీవితాంతం తలెత్తుకునేలా చేస్తుంది అనే మాటలను గుర్తు చేస్తూ గ్రంథాలయానికి పుస్తకాలను అందజేసిన ఉపాధ్యాయులను ప్రశంసిస్తూ మిగతా ఉపాధ్యాయ మిత్రులు కూడా గ్రంథాలయ అభివృద్ధికి పాటుపడాలని




గ్రామంలో ఉన్న విద్యావేత్తలు, యువకులు మీ దగ్గర ఉన్న పోటీ పరీక్షలకు సంబంధించిన ఏ పుస్తకాన్ని అయినా పాఠశాల గ్రంథాలయానికి అందిస్తే మీ పేరు మీద గ్రంథాలయంలో భద్రపరిచి భవిష్యత్ తరాలకు అందజేస్తామని హామీ ఇస్తున్నాం
ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య, మాధురి, నాగరాజు, శివకుమార్, ప్రభాకర్, అంగన్వాడీ టీచర్లు నీలమ్మ, కవిత, వి.ఓ.ఏ, లు కవిత, విజయలక్ష్మి, మౌనిక తదితరులు పాల్గొన్నారు

## ఆడబిడ్డలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం -కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**నమస్తే హైదరాబాద్ :**
పేదింటి ఆడబిడ్డలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ అన్నారు. శుక్రవారం 14వ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు లబ్ధిదరులకు కళ్యాణ లక్ష్మి /షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, పీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు





రావాలంటే అనేక నెలలు సమయం పట్టేదని కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్కువ సమయంలోనే చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు పస్తం శంకర్. ఏనుమాముల గ్రామ అధ్యక్షుడు సౌరం చిన్ని. బాలాజీ నగర్ గ్రామ అధ్యక్షుడు కడెం కుమార్. ఎస్సార్ నగర్ గ్రామ అధ్యక్షుడు మచ్చర్ల స్టాలిన్. ఇందిరమ్మ కమిటీ మెంబర్ పత్రి రాజేష్. 14వ డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సుందరయ్య నగర్ గ్రామ అధ్యక్షుడు త్రికోవెల శీను. సౌరం ప్రభాకర్. సౌరం అభిలాష్. ఎండి సంధాని. ఇసుబ్. ముసలమ్మ కుంట ఫేస్ వన్ కాశెట్టి కమలాకర్. ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఏకాబ్రచారి. తిరుపతి దస్రు నాయక్. ఎస్సార్ నగర్ యూత్ అధ్యక్షుడు తాళ్ల పెల్లి రాకేష్. పల్లకొండ చందు. తదితరులు భారీగా పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోసిన,ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ.

### ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ,ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం.

**నమస్తే హైదరాబాద్ :** ఈరోజు వర్ధన్నపేట మండలంలోని కట్రియాల%ు% ఇల్లంద గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు పథకం లో భాగంగా మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు వర్ధన్నపేట ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య %ు% మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ లు ముగ్గులు పోయడం జరిగింది. అనంతరం ఏఏంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య మరియు మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ లు విలేఖర్లతో మాట్లాడుతూ,నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, పేదల పెన్నిధి , బలహీనవర్గాల ఆశాజ్యోతి వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఎంపిడిఓ వర్ధన్నపేట తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు






పోసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోసే కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్,ఓబీసీ జిల్లా కార్యదర్శి గజ్జెల సదయ్య,మండల మైనార్టీ అధ్యక్షుడు%ు% మాజీ ఉప సర్పంచ్%ు% ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఎండి అక్బర్ ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గంటి కుమార స్వామి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాంపెల్లి రవీందర్,తాటికాయాల కుమారస్వామి,తీగల సునీత గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దొమ్మటి రాము గౌడ్, ఎండి కరీం,ఎలికట్టే చిన్న రాజు

## నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు



**నమస్తే హైదరాబాద్ :** హన్మకొండ రెవిన్యూ కాలనీ ఎస్.ఆర్ కన్వెన్షన్ హాల్ నందు వర్ధన్నపేట మండల ఇల్లంద గ్రామానికి చెందిన పోశాల స్వర్ణ – ప్రసాద్ కుమార్తె వర్ష నిశ్చితార్థ కార్యక్రమం పాల్గొని మూడుముళ్ల బంధంతో ఒకటి కాబోతున్న జంటను ఆశీర్వదించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఎమ్మెల్యే వెంట వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రఫలంకరణ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు



**నమస్తే హైదరాబాద్ :** -వర్ధన్నపేట టౌన్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొండేటి బాలకృష్ణ కుమార్తె చి. లిత్యశ్రీ, సాయి ప్రజ్ఞ నూతన వస్త్రఫలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసిన వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు తూళ్ల రవి



**నమస్తే హైదరాబాద్ :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, కొత్తపెల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గుపోసే కార్యక్రమాన్ని శుక్రవారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సి విభాగం అధ్యక్షులు తుళ్ల రవి ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ పెద్దలు బీసీ పాక్ రాములు, ఆకులపల్లి రవి, ఆకులపల్లి అశోక్, గ్రామ కార్యదర్శి నాగపూరి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాలకొండకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రాక

నమస్తే హైదరాబాద్ : పోకూరి మాల్యాద్రి ,దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మండలంలోనిమాలకొండ దేవస్థానంలోని పలు అభివృద్ధి పనులకుశనివారంప్రారంభోత్సవము,శంకుస్థాపన కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ జరుగుతాయని కె. సాగర్ బాబు తెలిపారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన .. కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాజా నాయబ్ రసూల్



నమస్తే హైదరాబాద్ : పామూరు మండల కో ఆప్షన్స్ సభ్యులు షేక్ కాజా నాయక్ రసూల్ శుక్రవారం ఒక ప్రకటనలో ముస్లిం సోదర, సోదరీ మణులందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తోటివారిపట్ల త్యాగం, కరుణ,సహనంగా ఉ ండాలన్న సందేశాన్ని ఇచ్చే బక్రీద్ పండుగను నియోజకవర్గంలోని ముస్లింలు ఆనందంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు..అల్లాహ్ కృపతో సర్వమానావళీ సుఖ సంతోషాలతో విరజిల్లాలని, ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు.

## బక్రీద్ శుభాకాంక్షలు!

### శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు



నమస్తే హైదరాబాద్ : ,త్యాగభావనకు, సహనానికి, మానవత్వానికి ప్రతీకగా పరిగణించబడే బక్రీద్ పర్వదినాన్నిపురస్కరించుకుని ఏంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ముస్లిం సోదరులకు, సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “బక్రీద్ పండుగ మనలోని దాతృత్వాన్ని, సమానత్వాన్ని ప్రదర్శించే గొప్ప అవకాశంగా ఉండాలన్నారు. ఇతరుల కోసం త్యాగం చేయడం, సహానుభూతి చూపించడం ఈ పండుగ ప్రధాన సందేశాలు. మన సమాజంలో స్నేహభావం, ఐక్యత మరింత పెరగాలంటే ఇటువంటి పండుగలు వేదికలవుతాయ ని తెలిపారు.అల్లాహ్ దయతో దేశంలో శాంతి, సామరస్యం నెలకొనాలని, ప్రతి కుటుంబం ఆనందంగా, ఆరోగ్యంగా, సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షించారు.ఇటువంటి పండుగలు మత సౌభ్రాతృత్వానికి, జాతీయ ఏకత్వానికి చిహ్నాలుగా నిలవాలని పేర్కొన్నారు.

## షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డ్స్ - 2025 కి ఎంపికైన బిఆర్ ఆక్స్ ఫోర్డ్ స్కూల్ అణిముత్యాలు




నమస్తే హైదరాబాద్ : పదవతరగతి పరీక్ష ఫలితాలను ఆధారంగా చేసుకుని షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డ్స్ కి కందుకూరు మండల పరిధిలో మొత్తం ఎనిమిది మందిని ఎంపిక చేయగా వారిలో 5 మంది విద్యార్థులు కందుకూరు బి ఆర్ ఫోర్డ్ విద్యార్థులు ఎంపిక అవడం విశేషం. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను,ఉపాధ్యాయులను విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు,కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు,బి.నరేంద్రబాబు లు ప్రత్యేకంగా అభినందించారు.

## ముస్లిం సోదరి సోదర మణులకు బక్రీద్ శుభాకాంక్షలు.. వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధు సూదన్ యాదవ్



నమస్తే హైదరాబాద్ : ,నియోజకవర్గం ముస్లిం సోదరీ సోదరమణులకు ముందుగా బక్రీద్ శుభాకాంక్షలను వైసీపీ ఇన్చార్జి బుర్రామధుసూదన్ యాదవ్ అన్నారు. తెలిపారు.ఇస్లాం ధర్మశాస్త్రం ప్రకారం దురాచారాలను, బడుగు మరియు బలహీన వర్గాల అణచివేతను వ్యతిరేకించి ధర్మ సంస్థాపన కోసం పేదల ఉద్ధరణకు యుగపురుషుడు అబ్రజత్ ఇబ్రహీం జీవితాంతం చేసిన త్యాగాలకు ప్రతీకగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకొంటారనీ తెలిపారు. పేదలకు దానధర్మాలు చేయాలనే గొప్ప ధ్యేయంతో ఏర్పాటుచేసిన పండుగ బక్రీద్ పండుగ పేదలకు దానధర్మాలతో %-% భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకోవాలని పేర్కొన్నారు.

## రైతు సంక్షేమమేరాష్ట్ర సంక్షేమం... ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

నమస్తే హైదరాబాద్ : లింగసముద్రం,రైతు సంక్షేమమే రాష్ట్ర సంక్షేమమని ఉమ్మడి ప్రభుత్వం భావించి, భవ్యమైన పరిపాలనందిస్తున్నదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన అన్నే బోయినపల్లి పంచాయతీలోని, వెంకంపేట బ్రాంచ్ వద్ద రూ. 75. లక్షల ఓ అండ్ ఎం .(ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) నిధులతో రాళ్లపాడు ప్రాజెక్టు కాలువలు, రహదారుల పునరుద్ధరణ పనులకు భూమి పూజ చేశారు. 0 నుండి 15. కిలోమీటర్ల వరకు గ్రావెల్ రోడ్డునిర్మాణానికి ఆయన స్వయంగా ప్రోక్లైన్తో జంగిల్ క్లియరెన్స్ చేశారు. ముందుగా గ్రామస్తులు మేళతాళాలతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి ఘన స్వాగతం పలికి పూలవర్షం కురిపించి, బాణాసంచా పేలుస్తూ ,పదుల సంఖ్యలో శాలువా లు కప్పి, గజమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని వెనువెంటనే నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. అదేవిధంగా రూ.30. లక్షలతో కాలువల మరమ్మతులు కూడా చేస్తున్నట్లు ఆయన చెప్పారు. గత ప్రభుత్వం సాగు, త్రాగునీటి వనరులను పూర్తిగా నిర్లక్ష్యం చేసింద న్నారు. తమ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం నిరంతరాయంగా పాటుపడుతుందని చెప్పారు. త్వరలో జీకేఎన్ నాయుడు నార్త్ కెనాల్ అందుబాటులోకి వస్తుందని, సోమశిల నుండి రావలసిన 1.5 టీఎంసీల నీరు ఖచ్చితంగా త్వరలో సరఫరా అవుతుందని భరోసా ఇచ్చారు. అనంతరం అక్కడి స్థానిక ప్రజలతో సమావేశమై వారి సమస్యలను క్షుణ్ణంగా ఆలకించారు. కార్యక్రమంలో రాళ్లపాడు ప్రాజెక్టు చైర్మన్ వి. వెంకటేశ్వర్లు, నాయకులు, జనిగర్ల నాగరాజు, ఎస్ .మనోహర్ , ఎన్ఎంకే రెడ్డి, వి. సుబ్బారావు ,బుచ్చయ్య చౌదరి ,ఏ. వెంకటేశ్వర్లు, ఎ.మ్యాల్యాద్రి, రఫీ, , ఎస్ రవీంద్ర, పులి నాగరాజు, వడ్డెళ్ళ రవిచంద్ర, రెవెన్యూ ,ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 పోస్టర్ ను వాకర్స్ ఆవిష్కరించిన చీరాల డిఎస్పి




నమస్తే హైదరాబాద్ : వేటపాలెం: వేటపాలెం మండల పోలీస్ స్టేషన్ కు వచ్చిన చీరాల డివిజన్ డి. ఎస్. పి. ఎం.డి. మొయిన్, చీరాల రూరల్ సి.ఐ. శేషగిరిరావు, వేటపాలెం ఎస్. ఐ మీసాల వెంకటేశ్వర్లు ని కలిసి జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 పోస్టర్ మరియు పుస్తకావిష్కరణ చేతుల మీదుగా జరపటం జరిగింది. చీరాల డివిజన్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్ లలో దివ్యాంగుల హక్కుల చట్టం విధిగా అమలు పరచాలని సెక్షన్ 92 (ఎ) ప్రకారం దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరటం జరిగింది స్పందించిన డి. ఎస్. పి. గారు తన పరిధిలోని లిప్రతి పోలీస్ స్టేషన్ లలో దివ్యాంగుల హక్కుల చట్టం అమలుపరుస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా, గుడిపాటి. రవితేజ, కొండలు తదితరులు పాల్గొన్నారు.

## జీ7 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు భారత్‌కి ఆహ్వానం..



నమస్తే హైదరాబాద్ : న్యూఢిల్లీ, జూన్ 6: కెనడాలో ఈ నెలలో జరగనున్న 51వ %+%7 శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకానున్నారు. ఈ మేరకు మోదీ శుక్రవారం (జూన్ 6) ఎక్స్ వేదికగా ప్రకటించారు. కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నే నుంచి కాల్ అందుకోవడం సంతోషంగా ఉందని ట్వీట్ చేశారు. ఇటీవల జరిగిన కెనడా ఎన్నికల్లో ఆయన సాధించిన విజయాన్ని అభినందించారు. జూన్ చివర్లో కననాస్కిస్‌లో జరిగే %+%7 శిఖరాగ్ర సమావేశానికి ఆహ్వానం పంపినందుకు కార్నేకు మోదీ ధన్యవాదాలు తెలిపారు. శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశాలుగా భారత్ %-% కెనడా ఎదుగుతున్నాయని, పరస్పర గౌరవం, ఉమ్మడి ఆసక్తుల ద్వారా మార్గనిర్దేశం చేస్తూ నూతన శక్తితో కలిసి పనిచేస్తాయని అన్నారు. శిఖరాగ్ర సమావేశంలో మా సమావేశం కోసం ఎదురు చూస్తున్నానని ప్రధాని మోదీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ 15 నుండి 17 వరకు కెనడాలో జరగనున్న %+%7 శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీ హాజరుకారనే పుకార్ల నేపథ్యంలో తాజా పరిణామం ఆసక్తికరంగా మారింది.

## ప్రారంభమైన బడిబాట

కాల్వశ్రీరాంపూర్, జూన్ మండల కేంద్రంతోపాటు ఆయాగ్రామాల్లో ఎంఈఓ మహేష్, ఉపాధ్యాయులు శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికి తిరిగి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, ఇంగ్లీష్ బోధన, ఉచి త యూనిఫామ్, శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యాబోధన ఉంటుందన్నారు. పాలకుర్తి, (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు బడి బాట ప్రచారాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మం డల విద్యాధికారి తానం విమల అన్నారు. కన్నాల ప్రా?థమిక పాఠశాల ఉపాధ్యాయులు బడిబాటకు రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఇం టింటి ప్రచారం చేస్తూ విద్యార్థుల సంఖ్యను పెంచాల న్నారు. కాంప్లెక్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జె కమలాకర్‌రావు, ప్రధానోపాధ్యాయులు జి అంజని దేవి, ఉపాధ్యాయులు రాజయ్య, వి శ్రీనివాస్, కుమార్, సుజాత పాల్గొన్నారు.

# పి 4 సర్వే లో గుర్తించిన పేదలను ఆదుకొని పేదరిక నిర్మూలన చేయవలసిన బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలి...

## ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు



నమస్తే హైదరాబాద్ : బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామంలో పి 4 సర్వే (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టిసిపేషన్) పై జరిగిన గ్రామ సభలో ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు మరియు మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ, పలు అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్త పరిచి ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టిసిపేషన్( %ూ%4) సర్వే లో భాగంగా పేదలను గుర్తించటం హర్షించ దగిన విషయం అని అన్నారు. అయితే గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గుర్తించిన పేదలను ఆదుకోనే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలి తప్ప ఎవరినో దత్తత తీసుకోమని చెప్పటం సరైన పద్ధతి కాదు అని సూచించారు. %ూ%4 సర్వేలో గుర్తించిన పేదలను అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు దత్తత తీసుకుని సహాయం చేస్తూ, అభివృద్ధి పథంలో నడిపించాలి అని ప్రభుత్వ పెద్దలు పిలుపునివ్వడం బాధాకరం అని ఆయన అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వ అధికారులకు ఎన్నో రకాలుగా ఉద్యోగ బాధ్యతలు ఉంటాయి అని, అదనంగా గ్రామాల్లోనూ, మండలాల్లోనూ పేదల కుటుంబాలను దత్తత తీసుకోమని చెప్తే వారి పై భారం ఎక్కువై ఇబ్బంది పడతారు అని తద్వారా పాలన గాడి తప్పే ప్రమాదం ఉండవచ్చు అని తెలియ జేశారు. సిన్సియర్ గా బాధ్యతలు నిర్వహించే ఉద్యోగులకు కూడా భారం ఎక్కువై ఉద్యోగ బాధ్యతల పట్ల నిర్లక్ష్యం వహించే అవకాశాలు కూడా ఉంటాయి అని కూడా తెలియ జేశారు. గ్రామ స్థాయి లో పేదలకు ఇలాంటి సేవ చేయటం కోసమే పంచాయతీల్లో ప్రతి వార్డుకు ఒక వార్డు మేంబర్ ఉంటారు అని, వారికి అండగా పంచాయతీ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది ఉన్నారు అని అంతే కాకుండా వీటన్నిటిని పర్యవేక్షించటానికి ఒక సర్పంచ్ మరియు ఎంపీటీసీ ల వ్యవస్థ కూడా ఉంది కనుక ప్రభుత్వం ఆలోచన చేయాలి అని తెలియ జేశారు. సర్వేలో గుర్తించిన పేదల కుటుంబాలకు ప్రభుత్వమే పలు రకాల రాయితీలు కల్పించాలి అని డిమాండ్ చేశారు. %ూ%4 సర్వేలో గుర్తించిన పేదలను ఆదుకోవటానికి ప్రత్యేకమైన ఉద్యోగ అవకాశాల ద్వారానో లేక వ్యాపార అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే పేదరిక నిర్మూలనకు దోహద పడుతుంది అని ఎంపీటీసీ తాండ్ర కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న కర్లపాలెం ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు పి 4 సర్వే ప్రకారం కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సెక్రటరీ పి వేంకటేశ్వర రావు, యూనిట్ ఇన్చార్జి మాడా శ్రీనివాసరావు, టీడీపీ ఇన్చార్జి మునిపల్లె చిన్న గ్రామస్తులు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



నమస్తే హైదరాబాద్ : పట్టణం లోని ముసునూరు రాఘవేంద్ర కాలనీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి పనులను ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మంగళవారం పరిశీలించారు. మొదటి లైన్ పై పట్టాలను తొలగించి బాక్స్ బ్రిడ్జి ఏర్పాటుకు అధికారులు పనులను ప్రారంభించారు. బ్రిడ్జి పనులను త్వరితిగతిన పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని రైల్వే అధికారులను ఆయన కోరారు.

# విజయవాడ ప్రెస్ క్లబ్ విషయపై ప్రెస్ క్లబ్ అన్ని యూనియన్ల నాయకులు కూర్చోని మాట్లాడుకోండి మాది జర్నలిస్టుల ఫ్రెండ్లీ ప్రభుత్వం



జర్నలిస్ట్ లు నష్టపోవద్దన్న జలవనరుల శాఖ మంత్రి ప్రెస్ క్లబ్ ఒకరిదేనా ప్రెస్ క్లబ్ ఒక్క యూనియంది ఎలా అవుతుందన్నారు

లిలిపాలకొల్లు ప్రెస్ క్లబ్ కు శంకుస్థాపన చేసి వచ్చా..

పాలకోల్లు ప్రెస్ క్లబ్ నిర్మాణానికి 25 లక్షల హామీ ఇచ్చా..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు

నమస్తే హైదరాబాద్ : ప్రెస్ క్లబ్ అందరిదేనని ఒక్క యునియన్ కు ఏలా చెందుతుంది.?మీరందరు కలసి మాట్లాడుకోవాలని జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.విజయవాడ ప్రెస్ క్లబ్ సాధనా సమితి నాయకులు జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూతూ ప్రెస్ క్లబ్ ఒక్క యునియన్ చేతిలో ఉందా.. ?అని జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అందరు కలసి కూర్చోని మాట్లాడుకోవాలని ఆయన అన్నారు.పాలకోల్లులో ఈరోజే ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి వచ్చానని అన్నారు. పాలకోల్లు ప్రెస్ క్లబ్ కు 25 లక్షల హామీ చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం జర్నలిస్టులకు ఫ్రెండ్లీ ప్రభుత్వం అన్నారు.అందరిదైతే మరిన్ని ప్రయేజనాలు చేకూరే అవకాశం ఉందన్నారు. అందరు కలసి సమస్యకు పరిష్కారం చేసుకోవాలని, కనీస ఆదాయం లేని జర్నలిస్టులు నష్టపోకూడదన్నారు. ఈకార్యక్రమంలో ఎ.పి.ఎం.పి.ఎ. రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ కె. నమ్మయ్య,జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘ అధ్యక్షులు ఎ.వి.వి.శ్రీనివాసరావు,కోటేశ్వరరావు తదితరులు పాల్గొని సమస్యలుని వివరించారు.

# ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే ప్రవీణ్





నమస్తే హైదరాబాద్ : పెదకూరపాడు నియోజకవర్గ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించిన నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్

# ర్యాలీ కార్యక్రమం

నమస్తే హైదరాబాద్ : పోకూరి మాల్యాద్రి,మండలం లోని చుండి గ్రామంలో సీడీపీఓ శర్మిష్ట సూచనల మేరకు సూపర్వైజర్ సునీత అధ్యక్షతన గ్రామం లోని 11 నుంచి 18 ఇయర్స్ కిషోరి బాలికలకు సమ్మర్ క్యాంప్ లో భాగంగా 11 విడత సెషన్ అయినటువంటి కౌమార బాలికల శారీరక వ్యాయామము, క్రీడలు , ఆటల ప్రాముఖ్యత గురించి వ్యాయామం అనేది శరీరానికి మాత్రమే కాదు మనసుకు అవసరం క్రీడలు ఆత్మవిశ్వాసం,నాయఖత్వం స్నేహాలను పెంపొందించడంలో సహాయపడుతుందనీ ఐసిడిఎస్ సూపర్వైజర్ కే సునీత అన్నారు.అబ్బాయి ల అమ్మాయి అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి ఆడుకునే హక్కు ఉంది రోజుకు కేవలం 30 నిమిషాల శారీరక శ్రమ మీ జీవితాన్ని మార్చేయగలదు అని అవగాహన కల్పించడం, యోగ మీద అవగాహనా కల్పించి తదుపరి ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఎం ఎస్ కె జ్యోత్స్న, అంగన్వాడి కార్యకర్త రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



# కలెక్టర్ అరుణ్ బాబుతో కలిసి చంద్రబాబును కలిసిన భాష్యం :



నమస్తే హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తో కలిసి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ని కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్

# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన .. షేక్ షబ్బీర్




నమస్తే హైదరాబాద్ : పామూరు మండల వైయస్ఆర్ సీపీ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ షబ్బీర్ శు క్రవారం ఒక ప్రకటనలో ముస్లిం సోదర, సోదరీ మణులందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తోటివారిపట్ల త్యాగం, కరుణ,సహనంగా ఉ ండాలన్న సందేశాన్ని ఇచ్చే బక్రీద్ పండుగను నియోజకవర్గంలోని ముస్లింలు ఆనందంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు..అల్లాహ్ కృపతో సర్వమానావళీ సుఖ సంతోషాలతో విరజిల్లాలని, ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు.

## సినిమా



# ప్రభాస్ స్పిరిట్ సినిమాలో మరో ఇద్దరు ముద్దుగుమ్మలు..

రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. త్వరలోనే ప్రభాస్ రాజాసాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ప్రభాస్ డ్యూయల్ రోల్ లో నటిస్తున్న రాజాసాబ్ సినిమాకు మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన పోస్టర్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ మూవీతోపాటు డైరెక్టర్ హను రాఘవపూడి డైరెక్షన్?లోనూ ఓ ప్రాజెక్ట్ చేస్తున్నాడు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే అనౌన్స్ చేయనున్నారు. నిజానికి ఈ ప్రాజెక్ట్స్ తర్వాత ప్రశాంత్ నీల్ డైరెక్షన్లో సలార్ 2, నాగ్ అశ్విన్ తో కల్కి 2 చేయాల్సి ఉంది. వీటితోపాటు డైరెక్టర్ సందీప్ వంగా డైరెక్షన్ లో ఓ సినిమా చేయనున్నారు. వీరిద్దరి కాంబోలో రాబోయే సినిమాకు స్పిరిట్ అనే టైటిల్ సైతం ఫిక్స్ చేశారు.స్పిరిట్ సినిమాలో ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నాడు. ఇప్పటికే సందీప్ రెడ్డి స్పిరిట్ పనులు మొదలు పెట్టేశారు. ఇటీవలే ఈ సినిమాలో హీరోయిన్ గా దీపికా పదుకొనెని ఫిక్స్ చేశాడు. కానీ ఊహించని విధంగా దీపికను ఈ సినిమా నుంచి తప్పించాడు సందీప్. దీపికా కండీషన్స్ నచ్చకే సందీప్ ఆమెను రిజెక్ట్ చేశారని తెలుస్తుంది. దీపికా ప్లేస్ లో ఇప్పుడు మరో బాలీవుడ్ ముద్దుగుమ్మ త్రిప్తి డిమ్రిను సెలక్ట్ చేశారు. యానిమల్ సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్ గా మారిపోయింది త్రిప్తి డిమ్రి.ఇక ఇప్పుడు స్పిరిట్ సినిమాలో మరో ఇద్దరు ముద్దుగుమ్మలు కూడా నటిస్తున్నారని తెలుస్తుంది. మలయాళ ముద్దుగుమ్మ మడోనా సెబాస్టియన్ తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలే.. ప్రేమమ్ సినిమాతో అడుగుపెట్టింది. అలాగే శ్యామ్ సింగరాయ్ సినిమాలో నటించి మెప్పించింది. ఇక ఇప్పుడు ఈ చిన్నది ప్రభాస్ సినిమాలో ఛాన్స్ దక్కించుకుందని తెలుస్తుంది. ఈ భామతో పాటు మరో బాలీవుడ్ ముద్దుగుమ్మ వామిక గబ్బి కూడా నటిస్తుందని తెలుస్తుంది. స్పిరిట్ సినిమాలో ముగ్గురు భామలు నటిస్తున్నారని టాక్ వినిపిస్తుంది. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది.



# మీ వయస్సుకి సరిపడా నీళ్లు మీరు తాగుతున్నారా..?




మన శరీరంలో సుమారుగా 60 శాతం వరకు నీరు ఉంటుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను అదుపులో ఉంచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, హానికరమైన పదార్థాలను బయటకు పంపడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అలసట, తలనొప్పి, మూడ్ స్వింగ్స్ లాంటి సమస్యలకు కూడా తగినంత నీరు తాగకపోవడం ఒక కారణం కావచ్చు.1 నుంచి 8 ఏళ్ల వయస్సు పిల్లలకు రోజుకు సుమారుగా 1.3 నుంచి 1.7 లీటర్ల మధ్య నీరు అవసరం. వారు చురుకుగా ఆడుకుంటారు కాబట్టి శరీరం తేమగా ఉ ండడం కోసం తగినంత నీరు తాగించాలి.9 ఏళ్ల నుంచి 18 ఏళ్ల వయస్సు విద్యార్థులు రోజుకి కనీసం 2 నుండి 2.5 లీటర్లు నీరు తాగాలి. చదువులో శ్రద్ధ పెట్టడానికి, శరీరంలో శక్తిని కాపాడుకోవడానికి ఇది ఉ పయోగపడుతుంది.18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వయస్సు వారు రోజుకి 2.5 నుండి 3 లీటర్ల వరకు నీటిని తీసుకోవాలి. ఎక్కువ శారీరక శ్రమ చేసే వారు.. ఎక్కువ వేడి వాతావరణంలో పనిచేసే వారు మరింత నీరు తాగాలి. ఇది శరీరంలోని నరాల పని తీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది.మహిళలు నెలసరి లేదా గర్భధారణ సమయంలో హార్మోన్లలో తేడాలు కనిపించడం సహజం. ఈ సమయంలో శరీరానికి ద్రవ పదార్థాల అవసరం పెరుగుతుంది. అందువల్ల రోజుకు కనీసం 3 లీటర్ల నీటిని తాగడం ద్వారా శరీరంలో డీహైడ్రేషన్ ను నివారించవచ్చు.60 ఏళ్లు పైబడినవారు.. వయస్సు పెరిగే కొద్దీ దాహం అనిపించే స్వభావం తగ్గిపోతుంది. అందుకే తగినంత నీరు తాగకపోవడం వల్ల డీహైడ్రేషన్ వచ్చే అవకాశం ఉంటుంది. కనీసం రోజుకు 1.5 నుండి 2 లీటర్ల వరకు నీరు తాగడం మంచిది. దాహం అనిపించకపోయినా కొన్ని గంటలకొకసారి తాగే అలవాటు చేసుకోవాలి. ఒక సాధారణ నియమం ప్రకారం.. ప్రతి కిలో శరీర బరువుకు కనీసం 30 మిల్లీలీటర్ల నీరు అవసరమవుతుంది. ఉదాహరణకు 60 కిలోల బరువు ఉన్న వ్యక్తికి దాదాపు 1.8 లీటర్ల నీరు అవసరం.

# స్పీడ్ గా బరువు తగ్గి సన్నగా స్లిమ్ అవ్వాలనుకుంటున్నారా..?



బరువు తగ్గడం అనేది కష్టంతో కూడుకున్న పని.. అయినప్పటికీ, కొన్ని ఆహారపు అలవాట్లు, జీవన శైలి మార్పులతో ఎంతో సింపుల్గా వెయిట్ లాస్ అవ్వచ్చు అంటున్నారు నిపుణులు. బరువు తగ్గే క్రమంలో అన్ని రకాల జాగ్రత్తలు పాటించడం వల్లనే మంచి ఫలితాలు పొందగలుగుతారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారు ప్రతిరోజు తప్పకుండా ఫైబర్ అతిగా ఉండే ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవలసి ఉంటుందని సూచిస్తున్నారు. బరువు తగ్గాలనుకునేవారు తప్పకుండా కొన్ని రకాల డ్రింక్స్ తాగడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.బరువు తగ్గాలని ప్రయత్నించే ప్రతిరోజూ ఉదయాన్నే నిమ్మరసం, తేనె గోరువెచ్చని నీటిలో కలుపుకొని తాగడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నిమ్మరసం, తేనె గోరువెచ్చని నీటిలో కలుపుకొని తాగడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ పరిమాణాలు కూడా తగ్గిపోతాయి. ఇలా ప్రతిరోజు ఈ నీటిని తాగడం వల్ల ఎలాంటి దీర్ఘకాలిక వ్యాధులైన దరిచేరమని కొంతమంది ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పరగడుపున ఒక నిమ్మకాయ రసం గ్లాసుడు నీళ్లలో కలుపుకుని కొంచెం తేనె వేసుకుని తాగడం వల్ల అధిక బరువు సమస్యతో ఇబ్బంది పడుతున్న వారికి మేలు చేస్తుంది. క్రమంగా ఈ అలవాటు మీ బరువును కంట్రోల్ చేస్తుంది. త్వరలోనే బరువు తగ్గుతారు. ఈ అలవాటు వల్ల రోజంతా ఉత్సాహంగా చలాకీగా ఉంటుంది. నిమ్మకాయ వల్ల నోటి అరుచి, పైత్యం తగ్గుతాయి. ప్రతిరోజు నిమ్మరసం తాగడం వల్ల శరీరంలో ఉన్న అధిక వేడి సైతం దూరం చేస్తుంది.

# విరాట్ కోహ్లీపై పోలీసులకు ఫిర్యాదు.. చర్యలు తీసుకోవాలని డిమాండ్



బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన విషాదకరమైన తొక్కిసలాట ఘటనకు సంబంధించి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%) స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు దాఖలైంది. సీనియర్ సామాజిక కార్యకర్త %ఎ.వీ%. వెంకటేష్ ఈ ఫిర్యాదును దాఖలు చేశారు.ఘటన నేపథ్యం..ఐపీఎల్ 2025 టైటిల్ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%) గెలుచుకున్న అనంతరం జూన్ 4న చిన్నస్వామి స్టేడియం వద్ద విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు లక్షలాది మంది అభిమానులు తరలిరావడంతో స్టేడియం బయట భారీగా తొక్కిసలాట జరిగింది. ఈ దుర్ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా, 50 మందికి పైగా గాయపడ్డారు.విరాట్ కోహ్లీపై ఫిర్యాదు ఎందుకు?ఈ తొక్కిసలాటకు కారణం %=జదీ% యాజమాన్యం, ఈవెంట్ నిర్వాహకుల నిర్లక్ష్యమేనని వెంకటేష్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యంగా ఉచిత పాస్లు, ఆటగాళ్లతో ముఖాముఖి కలిసే అవకాశం కల్పిస్తామని చేసిన ప్రకటనల వల్లే లక్షలాది మంది అభిమానులు ఒక్కసారిగా గుమిగూడారని ఆయన ఆరోపించారు. జట్టులో కీలక ఆటగాడిగా, ప్రజల్లో విస్తృతమైన ఆదరణ ఉన్న విరాట్ కోహ్లీ, ఈ ఈవెంట్కు సంబంధించిన ప్రకటనలలో భాగస్వామ్యం వహించాడని, కాబట్టి ఈ తొక్కిసలాటకు అతను కూడా బాధ్యుడేనని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలుస్తోంది.

పోలీసులు ఇప్పటికే %=జదీ%, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ %ణచీూ% ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (%ఖూజూ%) లపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. %=జదీ% మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సోసాలేతో సహా నలుగురు అధికారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసును క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ (%జ×ణ%)కి బదిలీ చేశారు. పోలీసుల స్పందన..విరాట్ కోహ్లీపై దాఖలైన ఈ ఫిర్యాదును ఇప్పటికే నమోదైన కేసులో భాగంగానే పరిగణిస్తామని, కొనసాగుతున్న విచారణలో భాగంగా దీన్ని పరిశీలిస్తామని కబ్బన్ పార్క్ పోలీసులు స్పష్టం చేశారు. అయితే, కోహ్లీపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారా లేదా అనే విషయంపై ఇంకా స్పష్టత లేదు. ఆర్సీబీ, ఇతర బాధ్యులపై విచారణ..ఈ తొక్కిసలాట ఘటనపై కర్ణాటక హైకోర్టు సుమోటోగా విచారణ చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ఒక రిటైర్డ్ న్యాయమూర్తి నేతృత్వంలో ఏకసభ్య న్యాయ కమిషన్ను కూడా నియమించింది. ఈ కమిషన్ ఘటనకు గల కారణాలు, లోపాలు, బాధ్యులను గుర్తించి 30 రోజుల్లో నివేదికను సమర్పించనుంది. ఈ ఘటన భారత క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. వేడుకల నిర్వహణలో నిర్లక్ష్యంపై ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ కేసులో విచారణ కొనసాగుతున్నందున, మరిన్ని అరెస్టులు, చర్యలు ఉంటాయో లేదో వేచి చూడాలి.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..